# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 313 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.07.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 6

న్యాయపరమైన చిక్కులు లేకుండా న్యాయ నిపుణుల సలహాలు తీసుకొని తుది మెరుగులు దిద్దాలని మంత్రులకు సూచించిన రేవంత్ రెడ్డి

## జూన్‌లో బీజేపీలోకి విజయసాయిరెడ్డి !

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 6 :

విజయసాయిరెడ్డి రాజకీయాల నుంచి విరమించుకుని పొలం పనులు చేసుకుంటానని చెప్పారు కానీ అదంతా అబద్ధమేనని ఢిల్లీ రాజకీయవర్గాలు స్పష్టంగా చెబుతున్నాయి. ఆయన బీజేపీలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాతనే వైసీపీకి రాజీనామా చేశారు. అయితే వెంటనే చేరితే మరో రకమైన ప్రచారం జరుగుతుందని తన రాజ్యసభ స్థానానికి ఉపఎన్నిక జరిగిన తర్వాత ఆయన బీజేపీలో చేరనున్నారు. జూన్ లేదా జూలై నెలలో విజయసాయిరెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని చెబుతున్నారు. ఇటీవల ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్ తెలంగాణ పర్యటనకు వచ్చినప్పుడు అక్కడ విజయసాయిరెడ్డి ప్రత్యక్షమయ్యారు. వంగి వంగి దండాలు పెడుతూ ఫోటోలు దిగారు. రాజకీయాల నుంచి విరమించుకుంటే బీజేపీకి చెందిన ముఖ్య నేతలు ఎప్పుడు.. ఎవరు వచ్చినా ఎందుకు హాజరు వేయించుకుని దండాలు పెడుతున్నారన్నది చాలా మందికి అర్థం కాలేదు. కానీ విజయసాయిరెడ్డి మాస్టర్ ప్లానేంటో తెలిసిన తర్వాత అందరూ ముక్కుల వేలేసుకుంటున్నారు. విజయసాయిరెడ్డిపై లెక్కలేనన్ని కేసులు ఉన్నాయి. అధికారంలో ఉన్నప్పుడు మాఫియాలా మారి ఆస్తులు కాజేశారు. ఆ కేసులు ఉన్నాయి. అక్రమాస్తుల కేసులో ఆయన నెంబర్ 2. ఆ కేసులు



ఇంకా ట్రయల్ కే రావడంలేదు. ఇప్పుడు అవి విచారణకు వస్తే ఆయనతో పాటు జగన్ కూడా జైలుకెళ్లాల్సి ఉంటుంది. అందుకే.. బీజేపీలో చేరేందుకు ఆయన సిద్ధమయినట్లుగా తెలుస్తోంది. విజయసాయిరెడ్డి బీజేపీలో చేరేందుకు కూటమి పార్టీలు అంగీకరిస్తారా లేదా అన్నది సస్పెన్స్. రాజీనామా చేసినప్పుడు చంద్రబాబుతో వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి పవన్ మిత్రుడు అంటూ చెప్పుకున్న వైనాన్ని అందరూ గుర్తు చేసుకుంటున్నారు.

## తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్సీలకు మోదీ శుభాకాంక్షలు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 6

తెలుగు రాష్ట్రాల్లో గెలుపొందిన ఎమ్మెల్సీలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'ఏపీలో గెలిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు అభినందనలు. కేంద్రం, ఏపీలోని ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం ప్రజలకు సేవ చేస్తునే ఉంటుంది" అని పేర్కొన్నారు. అలాగే "తెలంగాణ ప్రజలు నన్ను ఆశీర్వదించినందుకు ధన్యవాదాలు. తెలంగాణ బీజేపీలో కొత్తగా ఎన్నికైన మా అభ్యర్థులకు అభినందనలు" అని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు. రంగంలోకి రాములమ్మ

హైదరాబాద్ నివాస్ న్యూస్

మార్చి 6 ఎమ్మెల్సీ సీటు కోసం ఢిల్లీలో విజయశాంతి మంతనాలు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన విజయశాంతి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని ఢిల్లీ పెద్దలను కోరిన విజయశాంతి పార్టీ కోసం తాను చేసిన త్యాగాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరిన విజయశాంతి బీజేపీ నుండి బీఆర్ఎస్, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్, కాంగ్రెస్ నుండి బీజేపీ, బీజేపీ నుండి గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన విజయశాంతి.



## రేపు కొణిదెల నాగబాబు నామినేషన్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 6

ఎమ్మెల్సీ ఎన్నికల కోసం రేపు మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేయనున్న నాగబాబు. జనసేన నుంచి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నామినేషన్ కు సర్వం సిద్ధం చేసిన పార్టీ కార్యాలయం. 10 మంది ఎమ్మెల్యేల సంతకాలతో నాగబాబు ఎమ్మెల్సీ నామినేషన్ పత్రాలు రెడీ.

## రంగన్న మృతిపై అనుమానాలు భార్య ఫిర్యాదు



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 6

వైఎస్ వివేకా హత్య కేసులో ప్రధాన సాక్షి వాచ్మెన్ రంగన్న మృతి కేసులో మరో మలుపు తిరిగింది. తన భర్త రంగన్న మృతిపై అనుమానాలు ఉన్నాయని పులివెందుల పోలీసులకు రంగన్న భార్య సుశీలమ్మ ఫిర్యాదు చేసింది. నిన్న రాత్రి (బుధవారం) కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ రంగన్న మృతి చెందిన విషయం తెలిసిందే. రంగన్న అనుమానాస్పద మృతి కేసులో సీఐ ఉలసయ్య విచారణాధికారిగా వ్యవహరిస్తున్నారు.

## నూగూరువెంకటాపురంలో ఏకలవ్య గురుకుల ఏర్పాటు కోసం కృషి

### - పిట్టా శ్రీనివాసరెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 6

ములుగు జిల్లా నూగూరువెంకటాపురం మండలంలో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 40 కోట్ల రూపాయల బడ్జెట్‌తో ఏకలవ్య గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాది మరియు బీజేపీ లీగల్ సెల్ నేత పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు వినతిపత్రాలు సమర్పించినట్లు ఆయన తెలిపారు.

గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు

వెంకటాపురం మండలం లాంటి గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యా అవకాశాలు అందకపోవడంతో అక్కడి యువత బడులు మానేసి కూలీ పనులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో ఏకలవ్య గురుకుల పాఠశాల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు కృషి చేస్తున్నామని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

సిబిఎస్ఇ విద్య, డిజిటల్ బోధన %-% ఆధునిక విద్యా పద్ధతులు

ఏకలవ్య గురుకుల పాఠశాల ఏర్పాటు జరిగితే సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా ఉత్తమ విద్యాబోధన అందించడంతోపాటు, డిజిటల్ లెర్నింగ్, లైబ్రరీ, ఆధునిక తరగతి గదులు, ఉపాధ్యాయుల నివాసాల ఏర్పాటుకు కేంద్ర నిధులు విడుదల చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

దీని ద్వారా గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత చదువులు సాగించేందుకు అవకాశం కలుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రుల చొరవ - విజయవంతమైన ప్రణాళిక

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ల ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే, వెంకటాపురం ప్రాంతం ప్రభుత్వ ప్రాధాన్యత కలిగిన విద్యా కేంద్రంగా మారనుంది.

ఉత్తమ ఉపాధ్యాయుల నియామకం, సౌకర్యవంతమైన హాస్టల్ సదుపాయాలు, ఆధునిక ల్యాబ్‌లతో గిరిజన యువత భవిష్యత్తు మారబోతుందన్నారు.

'నిపుణత విద్య గలవాడె వాడు' - వేమన పద్యం

"తెగదు విద్య బలమె తెలుసు
నిపుణత విద్య గలవాడె వాడు



మంచి గురువు తోడ రాని వాడు
వేడుక చూడరా వేమా!"

ఈ పద్యంలో చెప్పినట్లుగా నాణ్యమైన విద్య ఉన్నప్పుడే వ్యక్తి ఎదుగుతాడు. మంచి విద్యకు మంచి గురువు అవసరం. అదే విధంగా, ఏకలవ్య గురుకులం ఏర్పాటైతే గిరిజన యువత జీవితంలో వెలుగులు వెదజల్లే అవకాశం వస్తుందని పిట్టా శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

గిరిజనుల అభ్యున్నతి కోసం ముందడుగు

"విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు సమాన అవకాశాలు అందాలని, సమర్థన కలిగిన బడులు అందుబాటులోకి రావాలని కోరుకుంటున్నాం. ఏకలవ్య గురుకులం ఏర్పాటుతో విద్యార్థుల జీవితంలో వెలుగులు రాబోతున్నాయి" అని శ్రీనివాసరెడ్డి చెప్పారు విద్యే మన సంస్కృతికి వెలుగు, విద్యే సమాజ పురోగతికి బలమైన ఆయుధం. ఈ ప్రాజెక్టు అమలైతే గిరిజన విద్యార్థుల జీవితంలో మార్పు తెచ్చే గొప్ప శకం మొదలవుతుందనడంలో సందేహం లేదు.

## తమిళసై సౌందరరాజన్ అరెస్ట్



టి ఎన్/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 6

తమిళనాడులో త్రిభాషా వివాదం ముదురుతోంది. త్రిభాషా విధానానికి మద్దతుగా ఇంటింటికీ సంతకాల సేకరణ, ప్రచార, అవగాహన, ఈ-సంతకాల సేకరణ కార్యక్రమాలను బీజేపీ చేపట్టింది. ఈ క్రమంలోనే బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. తాజాగా తెలంగాణ మాజీ గవర్నర్, బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ను అరెస్ట్ చేశారు.

## విజయవాడలో ఆశా వర్కర్ల భారీ ధర్నా



విజయవాడ నివాస్ న్యూస్ మార్చి 6

తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ ఆశా వర్కర్లు ఇవాళ 'చలో విజయవాడ' చేపట్టారు. పలు జిల్లాల్లో కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయినప్పటికీ విజయవాడలోని ధర్నా చౌక్కు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రూ.26వేల కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, రూ. 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, పని భారాన్ని తగ్గించాలని వారు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ పెంచేలా వాణిజ్య పనుల శాఖ ఉద్యోగులు కృషి చేయాలి

## తెలంగాణ వాణిజ్య పనుల శాఖ రాష్ట్ర డైరెక్టర్ కె హరిత ఐఏఎస్ కు టీఎన్జీవోస్ సంఘం పక్షాన కలిసిన సందర్భంలో వాణిజ్య పనుల శాఖ ఉద్యోగులకు పిలుపునిచ్చారు

**హుజురాబాద్ న్యూస్ ఛానల్ ప్రతినిధిమార్చి 6**

తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్న వ్యాపారుస్తున్న నుండి బకాయిలను రాబట్టి ప్రభుత్వ ఖజానాకు జమ చేసే విధముగా వాణిజ్య పనుల శాఖ ఉద్యోగులు కృషి చేయాలని గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సే న్ అసోసియేట్ అధ్యక్షులు టి శ్రీనివాస్ రెడ్డి ఆబిడ్స్ డివిజన్ అధ్యక్షులు విక్టర్ పాల్ ఆధ్వర్యంలో కలిసిన సందర్భంలో గతంలో మన యొక్క వాణిజ్య పనుల శాఖలో అడిషనల్ కమిషనర్ గా పనిచేసే ఐఏఎస్ హోదా పొంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖలో జాయింట్ సెక్రటరీగా పని చేస్తూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ శాంత కుమారి చేసిన బదిలీల సందర్భములో తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కార్యాలయంలో డైరెక్టర్ గా నూతనముగా పదవి బాధ్యతలు చేపట్టిన కె హరిత ఐఏఎస్ కు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన కలిసి శాలువాతో సన్మానం చేసి సందర్భంలో ఉద్యోగ సంఘాలతో కే హరిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంతట వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న అన్ని హోదాలకు సంబంధించిన పై స్థాయి నుండి కింది స్థాయి వరకు ఉద్యోగులందరూ మార్చి నెలలో ప్రభుత్వ ఖజానాకు రావలసిన బకాయి లను వ్యాపారస్తుల వద్ద నుండి వసూలు చేసి ప్రభుత్వ ఖజానాలో జమ చేయడానికి ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పనిచేయాలి వాణిజ్య పనుల శాఖకు మంచి పేరు తేవడానికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలని మీ సమస్యలు ఏవైనా ఉంటే ఆ సమస్యలు పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తాను వాణిజ్య



పన్నుల శాఖ డైరెక్టర్ కె హరిత ఉద్యోగ సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు టి శ్రీనివాస్ రెడ్డి విక్టర్ పాల్ వాణిజ్య పనుల శాఖ డైరెక్టర్ దృష్టికి తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ గెజిటెడ్ హోదా గురించి మరియు వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను కూడా ఆమె దృష్టికి సంఘం పక్షాన తీసుకొని వచ్చిన ఆ సమస్యల పరిష్కారం కొరకు మీ వంతు కృషి చేయాలన వాణిజ్య పనుల శాఖ డైరెక్టర్ కె హరిత దృష్టికి తీసుకొని వచ్చినారు

# వధూవరులను ఆశీర్వదించిన స్థానిక కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్ రాజు నాయక్ జర్నలిస్ట్



**హనుమకొండ జిల్లా మార్చి 6 న్యూస్**

ఈరోజు గుండ్ల సింగారంలో ని బాలాజీ బంజారా కాలనీ రెండో డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ చిన్నమ్మ మంగమ్మ కుమార్తె మమత రాజు నాయక్ వివాహానికి హాజరైన గిరిజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వెంకన్న నాయక్, సీనియర్ జర్నలిస్టులు లావుడియా రాజు నాయక్, భూక్యా శ్రావణ్ నాయక్, కరెంటోత్ తిరుపతి నాయక్, సుమన్ నాయక్, ప్రతాప్,

పులి రాజు, బిల్డర్ రాజునాయక్ అజ్మీర వెంకటేష్ గుగులోతు శీను రాజేష్ రఘు రవినాథ్ తదితరులు పాల్గొని నవ వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు

# జననేత జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు రాజు నాయక్





బంజారా ముద్దుబిడ్డ జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు నిండు నూరేళ్లు చల్ల గా ఉండాలని దేవుని ఆశీస్సులు మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని మరెన్నో పదవులు పొందాలని మనసారా కోరుకుంటూ మీ రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా పల్లవి రాజు నాయక్ బిజెపి రాష్ట్ర

నాయకులు రాజు నాయక్ ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ లీడర్స్ లావుడియా గోవర్ధన్ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# రాష్ట్ర స్థాయి మౌంటెన్.సైక్లింగ్ పోటీలకు.మాగనూర్ విద్యార్థులు ఎంపిక



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మాగనూర్ మండలం రాష్ట్రస్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరు విద్యార్థులు ఎంపిక ఫిబ్రవరి నెలలో జరిగిన జిల్లా స్థాయి మౌంటెన్ పది కిలోమీటర్ల సైకిల్ పోటీలలో దాదాపు 200 మంది జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు ఆ పోటీలలో పి శ్రావణి 9వ తరగతి మొదటి స్థానం అఖిల 9వ తరగతి మొదటి స్థానం దర్శన్ 9వ తరగతి రెండవ స్థానం సాధించి రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది ఈ క్రీడాకారులు ఈనెల 8వ తారీకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే మౌంటెన్ సైక్లింగ్ పోటీలలో పాల్గొంటున్నారని ఫిజికల్ డైరెక్టర్ రాకేష్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు ఎంపికైన విద్యార్థులను పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం బాబు రెడ్డి వెంకటస్వామి ఉపాధ్యాయ బృందం గ్రామస్తులుఅభినందించరు

# మక్తల్ సిఐ గా రామ్ లాల్ బాధ్యతలు స్వీకరణ




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మక్తల్ సీఐ గా రామ్ లాల్ గురువారం పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు సర్కిల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతులు భద్రతలు పరిరక్షిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా. ప్రవర్తిస్తే. చట్టారీత్యా చర్యలు తీసుకుంటానని సిఐ రామ్ లాల్ తెలిపారు ప్రజలందరూ శాంతి భద్రతలు పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.

# గుడేబల్లూర్ గ్రామం లో .ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి






**నివాస్ న్యూస్ ప్రతినిధి**


నారాయణపేట జిల్లా.క్రిష్ణ మండలంలోని గుడేబల్లూర్ గ్రామ రైతు వేదికలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చుట్టూ పక్కల గ్రామ ప్రజలు కందూరు రామ్ రెడ్డి లయన్స్ క్లబ్ కంటి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ , నియోజకవర్గ ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టి ఉద్యోగులను వేధిస్తున్న తాసిల్దార్ ను వెంటనే విధుల నుండి తొలగించాలి

## -జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేత

## -అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ల సత్యం







**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఖమ్మం, మార్చి 6 అంబేద్కర్ యువజన సంఘం, తుడుందెబ్బ ఆధ్వర్యంలో సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను తాసిల్దార్ వేధింపులకు గురిచేస్తున్న విషయాన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలు ఖమ్మం డిఆర్ఓ ని, ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్య నారాయణ ని కలిసి వినతి పత్రం అందించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను వేధిస్తున్న తహసీల్దార్ పై వెంటనే చర్యలు తీసుకోని శాశ్వతంగా వారిని విధుల నుండి తొలగించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యం, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆదర్ల రాములు, తుడుం దెబ్బ జిల్లా నాయకులు తాటి పాపారావు, అంబేద్కర్ యూత్ జిల్లా అధ్యక్షులు డి.అశోక్, పాయం వెంకటేశ్వర్లు, ఎమ్.నగేష్ జి.కార్తీక్ తదితరులున్నారు.

# గుండెపోటుతో మరణించిన దేవరాజ్ కుటుంబానికి అండగా పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



వివరాల్లోకి వెళ్ళితే ఆదిలాబాద్ జిల్లా, ఇచ్చోడ మండలం, కొకస్మన్నూర్ గ్రామానికి చెందిన దేవరాజ్ (40) అనే వ్యక్తి ఒక ప్రైవేట్ కాలేజీలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు అయితే అనుకోకుండా గుండెపోటు రావడంతో కాలేజీలో ఒకేసారి కుప్పకూలిపోయి ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈరోజు డా. పీటర్ నాయక్ లకావత్ కుటుంబముతో కలిసి కొకస్మన్నూర్ వెళ్లి దేవరాజ్ కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించి తన వంతుగా పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ పక్షాన ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని చెక్కు ద్వారా అందజేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ దేవరాజ్ భార్య పిల్లలతో మాట్లాడుతూ భయపడవద్దు ధైర్యంగా ఉండండి చదువుల విషయంలో ఎక్కడ కూడ వెనుకంజ వేయవద్దు ఎంతవరకు చదువుతారో చదవండి ఆర్థికంగా మీకు ఎప్పుడు పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ పక్షాన సాధ్యమైనంత వరకు మా చేయూత మీకు ఉంటుందని భరోసా ఇచ్చారు.

# స్థలం కేటాయింపుకై తహశీల్దార్ ను కలిసిన ఏఈఈ

అశ్వారావుపేట: నియోజక వర్గం లో కొండ రెడ్ల (పీవీ టీజీ –పర్టికులర్ లీ వలనేబుల్ ట్రైబల్ (గ్రూప్స్) విద్యాభివృద్ధి కోసం మరో గురుకులం నిర్మించాలనే కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీఓ బి.రాహుల్ తలంపుకు మరో ముందడుగు పడింది. గురుకులం నిర్మించడానికి అశ్వారావుపేట మండలంలోని రెడ్డిగూడెం పంచాయితీలో కనీసం 5 ఎకరాలు స్థలం కేటాయించాలని ఐటీడీఏ ఈఈ చంద్రశేఖర్ ఏఈ బీవీఎస్ ప్రసాద్ తో బుధవారం తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ కు రాయబారం పంపారు. ఈఈ తో తహశీల్దార్ లు ఫోన్ లో నేరుగా మాట్లాడారు. అనంతరం ఆర్ఐ పద్మావతి తో స్థలం సేకరణ వెంటనే జరగాలని సూచించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం ఎమ్మెల్యే.వాకిటి శ్రీహరి




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం పరిధిలో ఉన్న సంగంబండ రిజర్వాయర్ నుంచి లెఫ్ట్ హై లెవెల్ కెనాల్ నుంచి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రైతుల పంట పొలాలకు సాగునీటినీ గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కలలో ఆనందం చూడడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు


# పోసాని కి హైకోర్టు షాక్ !



**హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 6**

పోసాని క్వాష్ పిటిషన్ కొట్టివేసిన ఏపీ హైకోర్టు. తనపై నమోదైన కేసులు కొట్టివేయాలన్న పోసాని పిటిషన్ కొట్టివేత. చంద్రబాబు, పవన్, వారి కుటుంబాలపై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో నమోదైన 5 కేసులు కొట్టివేయాలంటూ క్వాష్ పిటిషన్. ఆదోని పోలీసులు నమోదు చేసిన కేసులో ఇప్పటికే.. పీటీ వారెంట్ అమలు అయినందున పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు.

# ప్రపంచ చరిత్ర' రాయడం తేలిక కాదు నిర్మలాసీతారామన్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 6**

ప్రపంచ చరిత్ర' రాయడం అంత తేలికైన విషయం కాదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన "ప్రపంచ చరిత్ర" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. "గడిచిన విషయాలను రాయడం చాలా గొప్పవిషయం. గెలుపు ఎవరు పొందారో వారి గురించి రాసేది చరిత్ర. చరిత్రలో మంచి, చెడు రెండూ ఉంటాయి. జరిగిన దాన్ని ఎవరూ మార్చలేరు" అని పేర్కొన్నారు.

# 80 వేల రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చేరు: మార్చ్ 6 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన వికాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 80 వేల రూపాయల విలువైన ఎల్ఓసి నీ వికాస్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు.

# బడ్జెట్లో మార్పులు చేస్తాం నిర్మలా సీతారామన్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 6**

దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్ల నుంచి కీలక సూచనలు తీసుకొని బడ్జెట్లో మార్పులు చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుందని తెలిపారు. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరిపి ఆమోదం ఉంటుందన్నారు. సూచనలు వస్తే సవరణలు చేసి బడ్జెట్ను ఆమోదిస్తామని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# గుంటూరు నకిలీ డ్వాక్రా గ్రూప్ లపై కేసు నమోదు



**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ మార్చి 6**

రూ.కోటి 50 లక్షల మోసం చేసిన కేసులో 8 మందిపై చీటింగ్ కేసు నల్లపాడు జి డి సి సి బ్యాంక్ అధికారుల పాత్రపై విచారణ ఎవరి అకౌంట్లలో నగదు వెళ్లిందన్న కోణంలో దర్యాప్తు

# తిరుమలలోని మసాలా వడలు వడ్డింపు కార్యక్రమం టిటిడి చైర్మన్



**తిరుమల నివాస్ న్యూస్ మార్చి 6**

తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు చే భక్తులకు మసాలా వడలు వడ్డింపుకార్యక్రమం

# రెండో రోజు.. ఇంటర్ ద్వితీయ సంవత్సరం

అశ్వారావుపేట బుధవారం ప్రారంభం అయిన పరీక్షలు గురువారానికి రెండో రోజుకు చేరాయి.నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ముస్లిం మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల, వీకేడీవీఎస్ రాజు జూనియర్ కళాశాల ల్లో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రాల్లో ఈ మూడూ కళాశాల తో పాటు దమ్మపేట మండలంలోని మందలపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల, దమ్మపేట లోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కళాశాల, అంకంపాలెం గిరిజన సంక్షేమ శాఖ బాలికల కళాశాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఈ మూడు కేంద్రాల్లో, ఆరు కళాశాల లు నుండి ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షకు 767 మంది హజరు కావాల్సి ఉండగా 757 మంది హాజరు అయ్యారు. 10 మంది పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. ఆయా పరీక్షల కేంద్రాలకు సీఎస్ (చీఫ్ సూపరింటెండెంట్), డీఓ(డిపార్ట్ మెంట్ ఆఫీసర్), కస్టోడియన్ లుగా అల్లు అనిత, జెడ్.ఉషా రత్నం, కే.రవీంద్రబాబు,

# వైభవంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకలు, ఆటల పోటీలు

నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం వెల్ఫేర్ గ్రూప్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు గురువారం నాడు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు ఒడ్డుగూడెంలోని శ్రీ చైతన్య స్కూల్ పక్కన గల ఖాళీ స్థలమునందు జరిగాయి. మహిళలందరూ ఎంతో ఉత్సాహంగా ఈ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. మహిళలందరికీ ఆటల పోటీల కార్యక్రమాలు ఆద్యంతం ఉత్కంఠ వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా పాల్వంచ పట్టణ మున్సిపల్ కమిషనర్ కడారు సుజాత, డిప్యూటీ ఇంజనీర్ కె.స్వరూప, అకౌంటెంట్ కె.స్వప్న హాజరయ్యారు. ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు మున్సిపల్ కమిషనర్ చే బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కమిషనర్, డిఈ, అకౌంటెంట్లను



ఒడ్డుగూడెం వెల్ఫేర్ గ్రూప్ మహిళలందరూ శాలువాల తో ఘనంగా సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మెమొంటో లని అందజేశారు. ఈ కార్యక్రమం ఒడ్డుగూడెం వెల్ఫేర్ గ్రూప్ భాద్యులు సూర్యదేవర శివప్రసాద్ నేతృత్వంలో కొంకిమళ్ళ వాసవి మరియు కొంకిమళ్ళ వెంకట ధృవిత ఆధ్వర్యంలో పలువురు మహిళల సహకారం తో జరిగాయి. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం చాలా సంతోషకరమైన వాతావరణంలో జరిగిందని పాల్గొన్న వారందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ గెలుపొందిన మహిళలకు బహుమతుల ను అందజేశారు.

# భూ కబ్జాల దారులపై చర్యలు తీసుకోవాలి



## పి.సురేష్ ఏఐటీయూసీ రాష్ట్ర నేత.

నివాస్ న్యూస్ ప్రతినిధి.ఆత్మకూరు కొనసాగుతున్న సిపిఐ నిరవధిక ఆందోళన. కాసుల వేటలో కళంకితలుగా మారిన అధికారుల అలసత్వంతో మున్సిపల్ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం అవుతున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర నేత పి.సురేష్ ధ్వజమెత్తారు. ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో భూ కబ్జాలు రోడ్లపై అక్రమ నిర్మాణాలను నిరసిస్తూ బంగారు శీను ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక ఆందోళన గురువారం కూడా కొనసాగింది. సిపిఐ నిరవధిక ఆందోళన శిబిరాన్ని సందర్శించి పి.సురేష్ మాట్లాడుతూ:– ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో కబ్జాదారుల ఆగడాలు మితిమీరి పోతున్నాయని వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులను భూములను పరిరక్షించి పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారితనంగా మున్సిపల్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఉన్నదని మండిపడ్డారు. మాజీ ఎంపీపీ బంగారు శీను అవినీతి అక్రమాలతో



పోగు చేసుకున్న ధన బలంతో చట్టాలను తుంగలో తొక్కి ప్రభుత్వానికి సమాంతరంగా తన ఆగడాలు అరాచకాలు పెరిగిపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వారం రోజులపాటు భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. స్థానిక శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ భూములు రోడ్లను భవిష్యత్ తరాలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా పోరాటాల ముందు నియంతలే కాలగర్భంలో కలిసిపోయినారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు, సిపిఐ నేతలు టి.శ్రీహరి,ఏ.భాస్కర్, ఎస్,శ్యాంసుందర్, రవీందర్, ఆర్.ఎన్.కుమార్, సౌలు,వినోద్,ఎండి.కుతుబ్, రంగన్న, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు


**బూర్గంపాడు నివాస్ న్యూస్ మార్చి 6**

సమాజంలో మార్పు మొదలైంది అనటానికి ఏజెన్సీ ప్రాంతాలలో వెలిసిన ఈ పోస్టర్లే ఉదాహరణ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ గుత్తి కోయ గుంపులలో ఏజెన్సీ ప్రాంతలలో వెలసిన ఈ పోస్టర్లు ఓ ఉదాహరణగా నిలిచాయి. ఈ విధమైన పోస్టర్లు ట్రైబల్ వెల్ఫేర్ యువత ఆలోచన చేసి ప్రచురితం చేసి అన్నిచోట్ల అతికించారు. మావోయిస్టులు వద్దు పోలీసులు ముద్దు అంటున్న యువత.

# బిజెపి పార్టీ ఎంఎల్సి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపుతో బొల్లారం బీజేపీ శ్రేణుల సంబరాలు



**బొల్లారం: మార్చ్ 6 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బీజేపీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల బీజేపీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బిజెపి పార్టీ బొల్లారం పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, కార్యకర్తలు బాణాసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మిఠాయిలను పంచుకొని, ఒకరినొకరు అభినందించుకున్నారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ, అంజిరెడ్డి గెలుపు బీజేపీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ బొల్లారం పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంజిరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ గెలుపు బీజేపీ సిద్ధాంతాలకు, ప్రజల మద్దతుకు నిదర్శనమని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి,సంగారెడ్డి



జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి. స్రవంతి రెడ్డి,బీజేపీ బొల్లారం మాజీ ఉపాధ్యక్షులు వి. శ్రీకాంత్ చారి,దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శిలు అఖిల్, రవీందర్ రెడ్డి, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పి. సరిత రెడ్డి, భారీ ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిటిడి చైర్మన్ ఫోటోలు వాట్సప్ లో డిపి గా పెట్టుకొని, శ్రీవారి భక్తులను మోసం చేస్తున్న మోసగాడు అరెస్టు

**తిరుమల తిరుపతి నివాస్ న్యూస్ మార్చి 6**

టిటిడి చైర్మన్ ఫోటోలు వాట్సప్ లో డిపి గా పెట్టుకొని, చైర్మన్ పి ఆర్ ఓ అని నమ్మిస్తూ శ్రీవారి భక్తులకు సేవా టికెట్లు, దర్శన టికెట్స్ తీసిస్తానని మోసం చేస్తున్న ఫరూక్ ఏ ప్రసాద్ ను ఈ రోజు తిరుమల టూ టౌన్ సి ఆర్ నెంబర్. :18/25 u/s 318(4),319(2),66D ఐ టి యాక్ట్ కేసులో అరెస్టు చేశారు ముద్దాయి ఫరూక్ ఏ ప్రసాద్ వైయస్ 35 సంవత్సరాలు, చంద్రగిరి నివాసి ప్రస్తుతం నెల్లూరు జిల్లా కొవ్వూరు లో వుంటూన్నాడు. గత 4 నెలల నుండి " తిరుమల సమాచారం " అనే వాట్సాప్ గ్రూపులు లను క్రియేట్ చేసి అందులో సుమారు 600 మెంబర్స్ చేర్చి తిరుమల లో శ్రీవారి దర్శనం కావాలంటే నన్ను సంప్రదించండి అని మేటర్ రాసి పోస్ట్ చేసే వాడు. తను టి టి డిచైర్మన్ కి పి ఆర్ ఓ.అని చెప్పుకొంటూ తిరుమల దర్శన టిక్కెట్స్ సమాచారాన్ని గ్రూప్ లో పోస్ట్చేసే వాడు , దానిని నమ్మిన గ్రూప్లో ని భక్తులు అతన్ని వాట్సాప్ కాల్. ద్వారా కాంటాక్ట్ అవుతారు, అప్పుడు సదరు ముద్దాయి డిమాండ్ ను బట్టి వారి కి బ్రేక్ దర్శనం చేయిస్తాను అని ఆశ చూపి ఫోన్: పే ద్వారా డబ్బు తీసుకొనేవాడు. తదుపరి భక్తులు టికెట్ గురించి అడిగితే ఎటువంటి సమాధానం ఉండదు. వారి నంబర్ ను బ్లాక్ చేస్తాడు. ఈ విదంగా ఇతడు చాలామంది దగ్గర నుండి సుమారు 80,000/- రూపాయులను తీసుకుని మోసం చేసినాడు. ఈ వ్యవహారాల నిమిత్తం ఇతను 2 బ్యాంక్ అకౌంట్లను వాడినాడు. ఇందులో ఒకటి వేరే వ్యక్తులది. ఎవ్వరి కి అనుమానం రాకుండా ఉండాలనే ఉద్దేశం తో వేరే వారి బ్యాంక్ అకౌంట్ ను వాడినాడు. అదేవిధంగా ఈ చీటింగ్ కార్యక్రమాల కోసం గాను అతను సుమారు 6 సిమ్ కార్డ్ ను ఉపయోగించాడు.

ముద్దాయి గత చరిత్ర :

పని పాట లేకుండా తిరుగుతూ విలాసాలకు అలవాటు పడి, స్వగ్రామం అయినటువంటి చంద్రగిరి లో అప్పులు ఎక్కువ కావడం అవి తిరిగి కట్టలేక ఒత్తిడి పెరగడంతో మూడు సంవత్సరాలనుండి నెల్లూరు జిల్లా కొవ్వూరు లో అత్తగారి ఇంటి దగ్గర ఉంటూ అక్కడ కూడా ఈజీ మనీ కి అలవాటు పడి ఈ విధమైన నేరాలు మొదలు పెట్టాడు.

ఇతని పైన గతం లో వున్న కేసు వివరాలు:

1) సి ఆర్. No. 39/2010 U/s 379 ఐపిసి/
2) సి ఆర్. No 40/2010 U/s 379 ఐ పి సి/ చంద్రగిరి పోలీస్
3)Cr. No. 42/2010 U/s 379 IPC of చంద్రగిరి పోలీస్

పైన తెలిపిన కేసు లో 3 నెలలు జైలు శిక్ష అనుభవించడం జరిగింది




అరెస్టు వివరాలు

దర్యాప్తులో భాగముగా ఇతని వద్ద నుండి.... 1.సెల్ ఫోన్, 2. సిమ్ ,కార్డులు, బ్యాంక్ పాసుబుక్కులు లను స్వాధీనం చేసుకొని ఈ దినము అరెస్టు చేసి జుడీష్యల్ రిమాండ్ కు తరలించడం జరిగింది.

పోలీసు వారి సూచన

ఎట్టి పరిస్థితులలో ఇలాంటి మోసపూరిత ప్రకటనలను, ఇలాంటి దళారులను నమ్మి మోసపోకండి. దర్శనానికి సంబంధించి మీకు ఏవైనా అనుమానాలు ఉంటే!

టీటీడీ టోల్ ఫ్రీ నంబర్ 155257 ను కానీ అధికారిక వెబ్ సైట్ ttddevasthanams.ap.gov.in - tirumala.org ను సందర్శించండి, మీరు నకిలీ దళారీల బారినపడి బాధితులుగా ఉంటే వెంటనే తిరుమల పోలీసు వారిని తగు సమాచారం ( 1)దళారీల ఫోన్ నంబరు 2)ఫోన్ పే లేదా గూగుల్ పే ట్రాన్సాక్షన్ ఐడి లు 3) స్క్రీన్ షాట్ లు 4)వాట్స్ అప్ సమాచార స్క్రీన్ షాట్ లు... ఇతరములు తో సంప్రదించి తగు న్యాయం పొందండి.

తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ :-0877 2289027, తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్.:-0877 2289031 2 టౌన్ పిఎస్, తిరుమల

# ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ కరపత్ర ఆవిష్కరణ

**నూగూరు వెంకటాపురం నివాస్ న్యూస్ మార్చి 6**

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివాసి మహిళ సదస్సు ములుగు జిల్లా ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు అధ్యక్షతనలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివాసి మహిళల రాష్ట్ర సదస్సు వెంకటాపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అంతర్జాతీయ మహిళల దినోత్సవం సదస్సు కరపత్ర ఆవిష్కరించారు ఈ సందర్భంగా ములుగు జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు మాట్లాడుతూ మనదేశంలో మహిళలు అత్యధికంగా గ్రామీణ ప్రాంతంలోనే ఉన్నారంటూ ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి ఆదివాసీ మహిళల కోసం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం భారత రాజ్యాంగంలోని వివిధ రకాల నిబంధనల ద్వారా స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసాదించబడ్డాయి మరోపక్క భారత రాజ్యాంగం ఆడ మగ సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా




గుర్తించింది ఏజెన్సీ ప్రాంతాల్లో వేల సంవత్సరాలుగా వస్తున్న పాతకాలపు ఆలోచన వల్ల కొడుకులు కూతుర్లు మధ్య తేడాలు చూపిస్తున్నారు ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీ మహిళలకు తండ్రి సంపాదించిన ఆస్తి పై కొడుకులతోపాటు కుమార్తెలకు సమాన ఆస్తి పంపకం జరపాలని హిందూ వారసత్

# రోడ్డు ప్రమాదాలపై నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: రోడ్డు ప్రమాదాలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. సివిల్ ఇంజినీర్లు, కన్సల్టెంట్ల తప్పిదాల వల్లే దేశంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. గ్లోబల్ రోడ్ ఇన్‌ఫ్రాటెక్ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో అధ్వాన్నమైన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు తయారు చేస్తున్నారని విమర్శించారు. వాటి ప్రణాళిక, రూపకల్పన సరిగ్గా లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని అన్నారు. సివిల్ ఇంజినీర్లు చేస్తున్న చిన్న చిన్న తప్పిదాల వల్లే దేశంలో చాలా వరకు ప్రమాదాలు జరుగుతున్నాయని



ఆందోళన వ్యక్తం చేశారు. లోపాలతో కూడిన డీపీఆర్ అందించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు చెప్పారు. వీటికి ఎవరూ బాధ్యత వహించడం లేదని, ముఖ్యంగా రోడ్డు సిగ్నల్స్, మార్కింగ్ సిస్టం ఏమాత్రం బాగా లేదని అన్నారు. చిన్న చిన్న పనులను కూడా సక్రమంగా నిర్వర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను విడనాడండి పర్యావరణాన్ని కాపాడండి

## పర్యావరణ పరిరక్షణ కోసం జెడి ఫౌండేషన్ వినూత్న ప్రచారం

**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 6**

సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేయడం కోసం జెడి ఫౌండేషన్ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించినవారు యమలోకానికే అంటూ యముడు వేషధారణలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లుతో వెళ్తున్న వారి వద్దకు వెళ్లి సింగల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించి వారి వద్ద నుండి ప్లాస్టిక్ కవర్లు తీసుకొని వారికి గుడ్డ సంచిని అందించారు అనంతరం మార్కెట్లో దుకాణాలు సముదాయ ప్రాంతాల్లో దుకాణ యజమానుల వద్దకు వెళ్లి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, అవగాహన లేకుండా విపరీతంగా వాడుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలతో మన పరిసరాలు, గాలి, నీరు కలుషితం అవుతున్నాయని వివరించారు భవిష్యత్ తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించటం మన అందరి బాధ్యత అని తెలియజేశారు. రోజువారి ఇంటి వద్దకు వస్తున్న జీవీఎంసీ సిబ్బంది వారికి సహకరించి తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి డస్ట్ బిన్ లో వేయడం వలన సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందుతూ నివాస పరిసర ప్రాంతాలలో శుభ్రత పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని




ఎటువంటి అశుభ్రతకు తావివ్వకుండా ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడి ఫౌండేషన్ సభ్యులు జీవీఎంసీ అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సమీర్ వాంఖడే బదిలీ ఆదేశాలను తోసిపుచ్చిన క్యాట్

**నివాస్ న్యూస్ ప్రతినిధి** న్యూఢిల్లీ : ఇండియన్ రెవిన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అధికారి సమీర్ వాంఖడే ముంబయి - చెన్నై బదిలీని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (క్యాట్) గురువారం తోసిపుచ్చింది. రెవెన్యూ శాఖ నిబంధనలను తెలివిగా ఉల్లంఘించిందని పేర్కొంది. రెవెన్యూశాఖ జారీ చేసిన బదిలీ నిర్ణయంలో విధానపరమైన లోపాలు, పక్షపాతాన్ని గుర్తించామని జస్టిస్ రంజిత్ మోర్, సభ్యులు రాజిందర్ కశ్యప్‌లతో కూడిన క్యాట్ ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ అధికారులు సేవా బాధ్యతను కలిగి ఉన్నప్పటికీ.. బదిలీ విధానాలను న్యాయంగా, పారదర్శకంగా అమలు చేయాలని ధర్మాసనం తెలిపింది. 2008 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి అయిన




వాంఖడే ప్రస్తుతం చెన్నైలో రెవెన్యూ శాఖలో అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్నారు. సమీర్ వాంఖడే, 2021లో ముంబయిలోని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) అధికారిగా ఉన్న సమయంలో కార్డెలియా క్రూయిజ్ డ్రగ్ కేసులో తన కుమారుడు ఆర్యన్ ఖాన్‌ను ఇరికిస్తానని బెదిరించి, రూ. 25 కోట్లు డిమాండ్ చేశారని బాలీవుడ్ నటుడు షారూఖ్ ఖాన్ ఆరోపించడంతో వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# మహిళామణులకు ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యతను కల్పించింది ప్రధాని నరేంద్ర మోడీజీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని

**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 6**

మహిళాజాతి అసమానమైన ప్రతిభను త్యాగనిరతిని గుర్తించి భారతదేశం ప్రథమ పౌరురాలు(రాష్ట్రపతి),కేంద్ర ప్రభుత్వంలోనూ,భారతదేశ రాజధాని న్యూఢిల్లీ ముఖ్యమంత్రిగా పగ్గాలను అందించిన మహోన్నతమైన వ్యక్తి మానవాతీత శక్తి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు దేశ ప్రధానమంత్రి పూజ్యశ్రీ నరేంద్ర మోడీజీ అని భారతీయ జనతా పార్టీ(బీజేపీ)రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని అన్నారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)76వ వార్డులో ఉన్న నడుపూరు సామాజిక భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ మహిళా మోర్చా జాతీయ నేతలు ఆదేశాలతో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుజాత రాజ్ ఆధ్వర్యంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది,ఈ మహత్తరమైన వేడుకకు ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని,విశాఖ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు ఎంఎన్ఎం పరశు రామరాజు హాజరై జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ యావత్ ప్రపంచానికే భారతదేశ ఖ్యాతిని మరింతగా ఇనుమడింపజేసిన ప్రధానమంత్రి పూజ్యశ్రీ నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలుగా మహిళ సాధికారతకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు ముందుకు వేయడానికి ఆస్కారం ఏరపడిందని,కేంద్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్నటువంటి వినూత్నమైన అవకాశాలను ప్రతీ ఒక్క మహిళా సద్వినియోగం చేసుకుని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సంయుక్తంగా పిలుపునిచ్చారు,ఈ మహత్తరమైన మహిళా దినోత్సవ వేడుకలో మహిళా



మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జిలకర్ర భువనేశ్వరీ దేవి,లక్ష్మీ ప్రసన్న,ప్రేమ కుమారి,రోహిణి,కట్ట పద్మ,వరి లలిత,కళ్యాణి,మంజుల,జ్యోతి, ఆశాలత,పుష్పలత,సుబ్బలక్ష్మి ,స్పందన,పద్మ,మాధవి లత,పార్వతి,బీజేపీ వార్డు అధ్యక్షులు స్థానిక నాయకులు జీలకర్ర రమణ,మహిళలు,గృహిణులు,యువతులు,బీజేపీ రాష్ట్ర,జిల్లా నాయకులు,పార్టీ శ్రేణులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,ముందుగా నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు,కోలాటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి,అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని,విశాఖ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు ఎంఎన్ఎం పరశు రామరాజులను పార్టీ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు సుజాత రాజ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జిలకర్ర భువనేశ్వరీ దేవి,తదితర మహిళామణులు దుశ్శాలువ జ్ఞాపిక పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వధించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

ములుగు మంగపేట మండలం నివాస్ న్యూస్ మార్చి 6

గురువారంరోజు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి,ధనసరి ,సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ,ఆదేశాల మేరకు మంగపేట మండలం లోని తిమ్మాపూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సారయ్య గారి తమ్ముడు కుమారుడు వాజేడు ఎం బి బి ఎస్ డాక్టర్ కొమరం మహేందర్ గారి వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి అయోరి యణయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి - సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని



ఆదినారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయత్తుల్లా , మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా పాటవ ఫోటోలతో అంతర్గత ప్రజ్ఞ బహిర్గతం: ఎంఈవో పొన్నగంటి ప్రసాదరావు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : ప్రతీ విద్యార్థి అంతర్గతంగా ఏదో ఒక ప్రజ్ఞ కలిగి ఉంటాడని,దాన్ని బహిర్గతం చేయడంతో విద్యార్థి మేధ ను అంచనా వేయడానికి ప్రతిభాపాటవాలు పోటీలు దోహదం చేస్తాయని విద్యాశాఖ మండల అధికారి పొన్నగంటి ప్రసాదరావు అన్నారు. మండల స్థాయి ప్రతిభా పాఠవ పోటీలను గురువారం నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూ నగర్ పాఠశాలలో నిర్వహించారు. బాల మేళా లో బాగంగా ముందుగా పాఠశాల లో నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కాంప్లెక్స్ స్థాయి బాల మేళా లో పోటీ పడ్డారు. ఈ పోటీలలో మండల స్థాయికి ఎంపికైన విద్యార్థులను మండల స్థాయి ప్రతిభా పాఠ వాల లో పాల్గొన్నారు. మండల స్థాయి లో కథలు,ఉపన్యాసాలు, వ్యాసరచన లు, క్విజ్, చిత్రలేఖనం గణిత ప్రతిభా పాఠవ పరీక్ష, పాటల పోటీలు నిర్వహించారు. పోటీలలో కాంప్లెక్స్ స్థాయిలో ఎంపికై ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో మండల స్థాయి ఉత్తమ పాఠశాల గా ఎంపీపీ ఎస్ నందమూరి నగర్,విద్యాపరంగా ఉత్తమ కార్యాచరణ విభాగంలో ఎంపీపీ ఎస్ నారావారి గూడెం, క్విజ్ విభాగంలో జెడ్పీ హెచ్ ఎస్ అశ్వారావుపేట బాలికల పాఠశాల కాంప్లెక్స్ లు మండల స్థాయి ప్రథమ స్థానాల్లో నిలిచాయి. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట బాలబాలికలు, అచ్యుతాపురం, నారాయణపురం, గుమ్మడి వల్లి, మామిళ్ళవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హరిత, కొండలరావు, షాహి నా బేగం, పద్మావతి, తాళ్ళపాటి వీరేశ్వరరావు ప్రసాదరావు లు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల విప్లవ స్ఫూర్తి కాసాని: సీపీఐ(ఎం) కొక్కెరపాటి పుల్లయ్య

అశ్వారావుపేట ఎంత కష్టం వచ్చినా చివరి శ్వాస విడిచే వరకునమ్మినసిద్ధాంతానికికట్టుబడిఒకేపార్టీలో మనుడసాగించడం అనేది నేటి స్వార్థ రాజకీయ, వినిమయ ఆర్థిక సంస్కృతి లో అరుదైన విషయం,అయినప్పటికీ నమ్మినసిద్ధాంతాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి రాజకీయ వ్యూహ ప్రతి వ్యూహాలు ను,వ్యక్తి గత కష్టాలనుఅధిగమించి,అనారోగ్యంతోబాధపడుతూ, చనిపోవ డానికి 24గంటలు ముందు సైతంపార్టీ రాష్ట్ర మహాసభలు విజయవంతానికిఆనందంతోబెలూన్ లు ఎగురవేసిన ప్రత్యక్ష ప్రజా పోరాటాల విప్లవ స్ఫూర్తి కాసాని ఐలయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. ఈ నెల తొమ్మిదిన జరుగుతున్న ఐలయ్య సంస్మరణ సభ జరుగుతున్న సందర్భంగా పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఆయనతోఉన్న అనుబంధాన్ని,వారితో పెనవేసుకున్న కొన్ని జ్ఞాపకాలనుపుల్లయ్య తో పంచుకున్నారు. 1989 లోనేను పార్టీలో చేరినప్పటి నుండిఐలయ్య నీతివంతమైన వ్యక్తిత్వం, నిజాయితీతో కూడిన రాజకీయ కార్యాచరణ తనకు స్ఫూర్తి నిచ్చాయి అన్నారు. ఆయన సుజాత నగర్ సర్పంచ్ గా, వామపక్ష రాజకీయ వ్యవహారాలుఅమలు చేసిన తీరు నేను సర్పంచ్ విధులు నిర్వహించడంలో తోడ్పడ్డాయని గుర్తు చేసారు. తాను జిల్లాకార్యదర్శిగా పనిచేసిన కాలంలోనే,నేను డివిజన్ కార్యదర్శిగా పనిచేయడం తోఆయన ఆదర్శవంతమైన,నిష్పక్షపాతవైఖరిననారాజకీయ ఎదుగుదలకు కారణభూతమైనదని అన్నారు. తాను, తన భార్య లక్ష్మీ సైతం పార్టీ కి అంకితం అయి పని చేయడం ఆదర్శనీయమైన వ్యక్తిత్వానికి నిజరూపంఅన్నారు. అనారోగ్యంతోఉండి కూడాసీతారామప్రాజెక్ట్పనులువేగవంతానికి,నిర్మాణంలో నాణ్యతాలేమినిబహిర్గతంచేయడానికిఆలోచించే వారని తెలిపారు.

# నేడు తెలంగాణ కేబినెట్. వాడివేడిగా జరిగే ఛాన్స్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 6**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి మొదటి నుంచి ఒక మైనస్ పాయింట్ ఉంది. ప్రభుత్వ పథకాలేవీ సమక్రమంగా అమలు కావట్లేదనే విమర్శలున్నాయి. కొత్త రేషన్ కార్డులనే తీసుకుంటే. వాటిని జనవరి 26న ప్రారంభించినా.. ఇప్పటివరకూ వాటిని ఇవ్వలేకపోతున్నారు. పైగా ఉగాది నుంచి ఇస్తామంటున్నారు. ఇలా ఇదే కాదు చాలా పథకాల అమలులో గందరగోళం ఉంటుంది. రైతు రుణమాఫీని విడతల వారీగా అమలు చేశారు. కానీ ఇప్పటికీ చాలా మంది తమకు రుణమాఫీ కాలేదని అంటున్నారు. రైతు భరోసా కూడా అంతే. జనవరి 26న ప్రారంభించినా.. ఇప్పటివరకూ 2 ఎకరాలు కలిగిన రైతులకు మాత్రమే మనీ వచ్చిందని అంటున్నారు. మిగతా రైతులకు ఎప్పుడు ఇస్తారో తెలియట్లేదు. ప్రస్తుతం 3 ఎకరాలు ఉన్న రైతులకు ఇస్తున్నట్లు చెబుతున్నా.. తమకు మనీ రావట్లేదని రైతులు అంటున్నారు. ఇలా పథకాలు సరిగా అమలు కాకపోవడం అనేది ప్రతిపక్షాలకు కలిసొస్తోంది. తాజా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా.. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు గెలిచారు. ఇది కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ అనుకోవచ్చు. ఈ ఫలితాల వల్ల మళ్లీ బీజేపీ జోరు పెరిగినట్లైంది. ఆల్రెడీ బీఆర్ఎస్ చాలా జోరుగా ఉంది. ఇలా రెండు విపక్షాలూ మరింత యాక్టివ్ అవ్వడం వల్ల.. ఇది ప్రభుత్వానికి సమస్యగా మారుతోంది. ఈ పరిస్థితుల్లో సాయంత్రం 4 గంటలకు జరిగే క్యాబినెట్ సమావేశం కీలకంగా మారింది.

చర్చించే అంశాలు:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో ఈ క్యాబినెట్ భేటీ జరగనుంది. ఇందులో కులగణన, బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కమిషన్ రిపోర్టు అంశాలపై చర్చిస్తారని తెలిసింది. అలాగే.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్ని ఎన్ని రోజులు నిర్వహించాలి అనే అంశం కూడా చర్చిస్తారని తెలిసింది. కులగణనకు సంబంధించి ప్రభుత్వం రెండోసారి కూడా ఇంటింటి సర్వే పూర్తి చేసింది. అందువల్ల



ఇక కులగణనపై పూర్తి స్పష్టత వచ్చిందని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్ల బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కేబినెట్‌లో ఆమోదం తెలిపి, అసెంబ్లీలో కూడా ఆమోదించి, కేంద్రానికి పంపాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇదివరకు తెలంగాణలో బీసీల సంఖ్య 52 శాతం అనే అంచనా ఉండేది. ఐతే.. కులగణన తర్వాత ఈ సంఖ్య 42 శాతం అని ప్రభుత్వం తేల్చింది. ఆ ప్రకారమే.. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఐతే.. బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించారని.. కొందరు అభ్యంతరం తెలుపుతున్నారు. ఇది ఇలా ఉంటే.. ఈమధ్య సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి.. తెలంగాణకి రావాల్సిన నిధులు, పెండింగ్ అంశాలపై ప్రధాని మోదీతో చర్చించారు. ఈ అంశాలపై కూడా ఇవాళ కేబినెట్ సమావేశంలో చర్చిస్తారని తెలుస్తోంది.

# చైతన్య యూనివర్సిటీకి నూతన శకం

## విద్యార్థుల భవిష్యత్తు బంగారు మయం ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం







**హైదరాబాద్ మార్చి 6 నివాస్ న్యూస్**

తెలంగాణలో విద్యా రంగంలో మరో మైలురాయి చైతన్య యూనివర్సిటీ ఉపకులపతిగా ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యను కొత్త దిశలో తీర్చిదిద్దడానికి సమగ్ర ప్రణాళికను రూపొందించి, విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

విద్యా నైపుణ్యానికి నూతన పునాదులు "విద్యార్థుల భవిష్యత్తు పుస్తకాల గోడల మధ్య నలగిపోకూడదు. ప్రపంచాన్నీ ఎదుర్కొనే నైపుణ్యంతో ఎదిగేలా వారిని తీర్చిదిద్దడమే నా లక్ష్యం," అని శంకర్ లింగం పేర్కొన్నారు.

ప్రాక్టికల్ లెర్నింగ్, ప్రపంచస్థాయి పరిశోధన, అంతర్జాతీయ విద్యా ఒప్పందాలు వంటి అవకాశాలను మెరుగుపరచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమీక్షలతో ప్రమాణాలు – ప్రతి విద్యార్థి గెలుపే లక్ష్యాలు ప్రతి విభాగాన్ని సమీక్షించి, విద్యార్థులకు అత్యుత్తమ మార్గదర్శకత్వం అందించడమే తన తొలి కర్తవ్యం అని ఆయన స్పష్టం చేశారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రముఖ పరిశ్రమలు, పరిశోధనా సంస్థలతో అనుసంధానం చేయనున్నట్లు వెల్లడించారు. పరిశోధనలకు ప్రోత్సాహం – పరిశ్రమల అనుసంధానం "సిరా తడచే చదువుకు పక్కనే ప్రయోగశాలా సత్యాలు ఉండాలి" అనే ఉద్దేశంతో, పరిశోధనలకు పెద్దపీట వేస్తామని శంకర్ లింగం తెలిపారు. చైతన్య విద్యార్థులు ఐటీ, ప్రభుత్వ, పరిశోధనా రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచేలా సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

'చైతన్యం' పేరుకు నిలువెత్తు నిదర్శనం విద్యా బోధన

"విద్యార్థుల విజయమే మా విజయమైతే, వారికి సరికొత్త మార్గదర్శనం అందించడం నా కర్తవ్యం," అని శంకర్ లింగం పేర్కొన్నారు అంతర్జాతీయ వేదికలపై విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు అభ్యాసం, ఆచరణ, విజ్ఞానం – మూడింటి కలయికతో చైతన్యం విద్యార్థులకు భవిష్యత్తును స్వయంగా నిర్మించుకునే అవకాశాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని తెలిపార్డు చైతన్య యూనివర్సిటీ –సమగ్ర దిశలో విద్య విప్లవం

తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇవ్వడానికి, నూతన ఆవిష్కరణలకు నాంది పలుకడానికి చైతన్య యూనివర్సిటీ ముందంజ వేస్తుందని ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రపంచ వేదికలపై సత్తా చాటేలా వారిని తీర్చిదిద్దడమే తన ప్రధాన సంకల్పం అని తెలిపారు. ఈ మార్గదర్శకత్వం ద్వారా చైతన్య యూనివర్సిటీ కేవలం ఒక విద్యా సంస్థ మాత్రమే కాక, కొత్తభవిష్యత్తును మలిచే ఒక యుగపురుషుని కళ్లు చూసే ఆశయంగా మారబోతోందని శంకర్ లింగం విశ్వాసం వ్యక్తం చేశారు.

# లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన జగిత్యాల ఎస్.ఐ.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఫిర్యాదుదారుడిపైన కోరుట్ల రక్షక భట నిలయంలో నమోదైన ఒక కేసులో సెక్షన్ 35 భా.న్యా. సు.సం. క్రింద నోటీసు జారీ చేయడానికి" అధికారిక అనుకూలతను చూపేందుకు ఫిర్యాదుదారుడి నుండి రూ. 5,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన జగిత్యాల జిల్లా కోరుట్ల రక్షక భట నిలయంలో పనిచేస్తున్న ఎస్.ఐ. రూపావత్ శంకర్

# ఉగాది పండుగ నుంచే కొత్త రేషన్ కార్డులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 6**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బిగ్ అలర్ట్. ఉగాది పండుగ నుంచే కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారట. ఉగాది పండుగ నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై తెలంగాణ ప్రజల నుంచి భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. పండగల పేరు చెప్పి పథకాల అమలు గురించి ప్రజలను మోసం చేస్తూ కాలం గడుపుతోందని కాంగ్రెస్ సర్కార్ పై బీఆర్ఎస్ నేతలు కూడా ఆగ్రహిస్తున్నారు.. అప్పట్లో దసరా పండుగకు కొత్త రేషన్ కార్డులు అన్నారు%ా% తరువాత సంక్రాంతి, శివరాత్రి, మళ్ళీ ఇప్పుడు ఉగాది పండుగకు కొత్త రేషన్ కార్డులు అంటున్నారని ప్రతిపక్షాలు ఫైర్ అవుతున్నాయి. పండుగలు వచ్చి పోతున్నాయి కానీ రేషన్ కార్డులు రావట్లేదని, ఉగాదికి అయినా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

# జులై 3 నుంచి అమర్ నాథ్ యాత్ర ప్రారంభం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 6**

కశ్మీర్ లోని మహాశివుడి ప్రతిరూపం ఐన సహజసిద్ధ మంచులింగం ఉండే అమర్నాథ్ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునే యాత్ర తేదీలు విడుదలయ్యాయి. జులై 3 నుంచి యాత్ర ప్రారంభం కానుంది. అనంతనాగ్ జిల్లాలోని పహల్గామ్, గాందర్బల్ జిల్లాలోని బాల్టాల్ మార్గాల నుంచి ఒకేసారి యాత్ర ప్రారంభమై 38 రోజుల పాటు కొనసాగి ఆగస్టు 9తో ముగుస్తుంది. త్వరలోనే యాత్రకు వెళ్లాలనుకునే భక్తుల కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభించనున్నారు.




ఇంజనీరింగ్ విభాగంకు చెందిన వివిధ కార్యక్రమాలకు సంబంధించిన దస్తావేజులను అదనపు కలెక్టర్ గారి ఆమోదం కోసం పంపించడానికి, ఫిర్యాదుధారుని యొక్క జీత భత్యాల పెండింగ్ బిల్లులు మరియు అతని సేవలకు సంబంధించిన ఒక ఎం.ఒ.యు. ను హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ లో గల పట్టణ పర్యావరణ విద్యల ప్రాంతీయ కార్యాలయ సంచాలకులకు పంపించేందుకు"అధికారిక అనుకూలతను చూపించేందుకు ఫిర్యాదుదారుడి నుండి రూ. 20,000/- చలంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా

# లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారుల చేతికి చిక్కిన టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్. లో పనిచేస్తున్న ఎ.డి.ఇ. (ఆపరేషన్స్) గాజుల శ్యామ్ ప్రసాద్.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఒక ఫార్మా కంపెనీ లో నెట్ మీటర్ ను ఏర్పాటు చేసినందుకు, డి.ఇ.ఆపరేషన్స్ చౌటుప్పల్ చేత అట్టి మీటర్ ను అనుసంధానం చేయడానికి మరియు ఇంకొక ఫార్మా కంపెనీకి సంబంధించి పెండింగులో గల ఫిర్యాదుధారునికి సంబంధించిన బిల్లులను స్వీకరించేందుకు" అధికారికంగా అనుకూలతను చూపించేందుకు ఫిర్యాదుధారుని నుండి రూ. 70,000/- చలంచం తీసుకుంటూ తెలంగాణ చఅనిశా అధికారుల చేతికి చిక్కిన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లోని టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్. లో పనిచేస్తున్న ఎ.డి.ఇ. (ఆపరేషన్స్) గాజుల శ్యామ్ ప్రసాద్.

# నిరుపేద యువతి వివాహానికి ఏకే ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**పటాన్ చేరు: మార్చ్ 6 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కూతురు ఐశ్వర్య వివాహానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్.

# టీచర్స్ ఎమ్మెల్సీ మరియు గ్రాడ్యుయేట్ ఎలక్షన్ లో బీజేపీ ఘనవిజయం - బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హతిరామ్ నాయక్

**నివాస్ న్యూస్ టేకులపల్లి**



బీజేపీ టేకులపల్లి మండల కమిటీ అధ్యక్షులు తేజవత్ శంభూ ఆద్వర్యంలో కరీంనగర్ నిజాంబాద్ మెదక్ ఆదిలాబాద్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్ ఎల్ సి ఎన్నికల్లో మల్కా కొమరయ్య చిన్నపాయల అంజి రెడ్డి ఘనవిజయం సాధించిన సందర్భంగా స్తానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోడీ పాలనను చూసి ఏ ఎలక్షన్ జరిగిన బీజేపీ గెలుపొందుతున్నదని భారత దేశాన్ని ప్రపంచంలో విశ్వ గురువుగా నిలపడవే మోడీ లక్ష్యం అని తెలియజేశారు రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్, ఎంపీ ఈటెల రాజేందర్, కృషి వలన మరియు బీజేపీ ఎంపీ లు ఎంఎల్ఏ ల కృషి వలన ఘన విజయం సాధించారు అని అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు గ్రాడ్యుయేట్లకు స్వీట్లు పంపిణీ చేసీ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధ్రువ్ సింగ్, బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి సురేష్ అప్పారావు, నరేష్ జామాల్ సురా, పార్వతీ సీతా, సుహాసిని కుమారి, ఉమా, విజయ, సునీత తదితరులు పాల్గొన్నారు

# ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం!

## ఓ ప్రభుత్వం మా పేదలను ఆదుకునేది ఎప్పుడో.?...కూలీ చేసుకున్న దాక తప్పదు..





శేరిలింగంపల్లి( ఫిబ్రవరి 6 ) నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ నుంచి స్పష్టమైన అనుమతులు లేకుండా కొందరు ఇటుక బట్టీలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం! పలు గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ నుంచి స్పష్టమైన అనుమతులు లేకుండా కొందరు ఇటుక బట్టీలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇటుక బట్టీల యజమానులు ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వారి చేత వెట్టిచాకిరి చేయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. బట్టీలలో కార్మికుల పిల్లలు కూడా పనిచేయడం విచారకరం. బాల కార్మికుల నిర్మూలన చట్టం ఉన్నప్పటికీ ఇటుకల తయారీ కేంద్రాల వద్ద కొందరి కార్మికుల పిల్లలు పనిచేస్తూ ఆడుకుంటూ కనిపిస్తున్నారు. దుమ్ము, దూళి మధ్య బాల బాలికలు ఉండడం వల్ల వారు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. పని ప్రదేశంలో చిన్నపిల్లలు ఉండటంవల్ల వారికి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాలంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో బాల కార్మిక నిర్మూలన ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అనేక మంది బాల కార్మికులను గుర్తించి వయసుల వారీగా వారందరినీ అంగన్వాడి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఒక దిక్కు బాల కార్మిక నిర్మూలన స్పెషల్ డ్రైవ్ నడుస్తున్న మరో దిక్కు ఇటుక బట్టీలలో బాల్యం మగ్గడం బాధాకరం. సంబంధిత అధికారులు దృష్టి సారించి ఇటుక బట్టిలలో బాల కార్మికులు పని చేయకుండా చేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. కార్మికుల పిల్లలకు భరోసా ఏది

ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులకు వారి పిల్లలకు భరోసా లేకుండా పోయింది. మహారాష్ట్ర ఒరిస్సా ఛత్తీస్గడ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ కూలికి కార్మికులను తీసుకువచ్చి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఇటుక బట్టీలలో పనులు చేయిస్తున్న పరిస్థితి నెలకొంది. కార్మికుల పిల్లల సంక్షేమాన్ని ఎవరు చూస్తారని వాదన వినబడుతుంది. కొందరు బట్టీల యజమానులు లేత మొగ్గలతో ఉన్న కార్మికుల పిల్లలను తీసుకువచ్చి ఇటుక బట్టిలలో వారిని ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

కార్మికులకు కనీస వేతనాలు కరువు.

లేబర్ యాక్ట్ ప్రకారం ప్రతి కార్మికుడికి రోజు కూలి రూ. 500 నుంచి 700 రూపాయలకు పైగా ఇవ్వాల్సి ఉంటుందని కొందరు కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. అయితే ఇటుక బట్టిలలో పనిచేసే కార్మికులకు మాత్రం రూ. 200 నుంచి రూ. 300 లోపే కూలి ఇస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం పొద్దుపోయే వరకు కార్మికులతో పనిచేస్తూ వారి శ్రమను బట్టి వ్యాపారులు దోచుకుంటున్నారనే ఆరోపణలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

తనిఖీలు చేస్తాం: డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హరి కుమారి.

ఇటుక బట్టీల పరిశ్రమలో యజమానులు బాల కార్మికులతో పనులు చేయిస్తున్నట్లుగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఆకస్మికంగా తనిఖీలు చేస్తాం. బట్టీలలో బాల కార్మికులను గుర్తించి వారిని అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి సేవలందిస్తాం. గతంలో కూడా ఇటుక బట్టీల యజమానులు బాల కార్మికులతో పనిచేయిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇదిలా ఉండగా బాల కార్మికులతో పనిచేయిస్తున్నట్లుగా సమాచారం అందుకున్న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి స్వర్ణలత లెనినా కూడా స్పందించారు. తనిఖీలు చేసి బాలలను గుర్తించి వారి కోసం ప్రత్యేకంగా అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయించి ప్రత్యేక సేవలందించడంతో పాటు సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.

# "ఇన్ఫోసిస్" నియామకాలలో వివిఐటి విద్యార్థినుల సత్తా



నివాస్ న్యూస్ ప్రతినిధి పెదకాకాని ప్రముఖ ఐటి సేవల దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ నియామకాల కొరకు ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీతో కలసి ఇంజనీరింగ్ విదార్థినులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపిక నందు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన 88మంది బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరచి ఉద్యోగ నియామకాలు పొందారని కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ గురువారం తెలిపారు. గ్రామీణ నేపథ్యం గల బాలికలు అధికంగా ఈ నియామకాలు పొందడం సంతోషం కలిగించిందని తెలిపారు. కృష్ణ గుంటూరు ప్రాంతీయ పరిధిలో వివిఐటి విద్యార్థులు అధిక నియామకాలుపొందటం విశేషంఅని అన్నారు. నియామకాలు పొందిన విద్యార్థినులు 3.6 లక్షల నండి 9.5 లక్షల వార్షిక వేతనం సంస్థ కేటాయించినట్లు తెలిపారు. కళాశాలలోని ప్రతి విద్యార్థిని పరిగణలోనికి తీసుకుని ఉద్యోగ నియామకాలు పొందేవిధంగా తొలి ఏడాది నుండే పరిశ్రమ అవసరాలకు తగట్టు అత్యాధునిక సాంకేతిక అంశాలలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.

అనంతరం నియమకాలు పొందిన విద్యార్థులను ప్రిన్సిపల్ డా వై. మల్లిఖార్జునరెడ్డి, డీన్ అకడమిక్ డా కె.గిరిబాబు, డీన్ ప్లేస్మెంట్ డా ఎమ్. వి.రఘురామ్, ఉపాధికల్పనా మరియు శిక్షణా విభాగాధిపతి డా యూ.మాధవ్, అధ్యాపకులు అభినందించారు.


# ఆసుపత్రి శతశాతము లక్ష్యం అధిగమించాలి : జిల్లా వైద్య అధికారి డాక్టర్ రవి కుమార్

కశింకోట (అనకాపల్లి) :నివాస్ న్యూస్ ప్రతినిధి అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం అనకాపల్లి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమముల లక్ష్యాలు సమీక్షించి, రికార్డ్స్,రిపోర్ట్స్ పరిశీలించి శతశాతం సాధించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది ఆధ్వర్యంలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రంలు శత శాతం లక్ష్యాలు సాధించాలని అన్నారు. పి.హెచ్.సి నందు వాక్సిన్ల కోల్డ్ చైన్ (సీతలికరణ) నిర్వహణను మందుల



స్టోర్స్, రికార్డును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి ఏ.సుబ్బారావు, ఆరోగ్య బోధకులు ఎం. ఎస్. వి. ప్రసాద్, సిబ్బంది కె.ఎస్.ఆర్.కె.జి. నరసింహారావు, ఆర్. వెంకటలక్ష్మి ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# నల్ల కోకలో మిల్కీ సోయగాల వల



తనదైన అందం, రూపలావణ్యంతో రెండు దశాబ్దాల కెరీర్ ని సునాయాసంగా లాగించేసింది తమన్నా. అసలే మిల్కీ అందం.. ఆపై కొంటె చూపుల బాణాలు విసురుతోంది. అలా ఏటవాలుగా వెనక్కి చూస్తూ, నల్ల కోక సొగసును, సన్నజాజి నడుమును ఆవిష్కరిస్తోంది. ఆల్ బ్లాక్ లో మిల్కీ షైనీ లుక్స్ మతులు చెడగొడుతున్నాయి. ప్రియుడు విజయ్ వర్మ నుంచి బ్రేకప్ అయిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో యూత్ ని డైవర్ట్ చేయడానికే ఈ ఫోటోషూట్ అని భావించాల్సి ఉంటుంది. తనదైన అందం, రూపలావణ్యంతో రెండు దశాబ్దాల కెరీర్ ని సునాయాసంగా లాగించేసింది తమన్నా. జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా అవకాశాలు అందుకునే ప్రతిభావనిగా నిరూపించుకుంది. మిల్కీ అందం ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తోంది. మూడు చోట్లా మూడు ముక్కలాటలో ఆరితేరిపోయింది. మరోవైపు వెబ్ సిరీస్ లలోను అవకాశాలు అందుకుంటూ ఓటీటీ క్వీన్ గా సత్తా చాటుతోంది. తమన్నా నటించిన ఓదెలా 2 విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ సినిమాని ప్రమోట్ చేయడంలో తమన్నా స్పీడ్ గా ఉంది. ఇటీవలే టీజర్ విడుదలై ఆకట్టుకుంది. దైవ శక్తి గురించిన చిత్రం తమన్నా ఇటీవల ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో స్నానాదులు ఆచరించి, అనంతరం పూజల్లో తరించిన ఫోటోలు వైరల్ అయ్యాయి. వీలున్న ప్రతి వేదికపైనా తమన్నా టీమ్ ఓదెలా 2 కి ప్రచారం కల్పిస్తోంది

# మేకపిల్లతో జాన్వీ పాప

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ RC16 పై భారీ అంచనాలున్నాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ RC16 పై భారీ అంచనాలున్నాయి. 'ఉప్పెన' లాంటి బ్లాక్బస్టర్ తర్వాత బుచ్చిబాబు, చరణ్ కోసం ఓ పవర్ఫుల్ కథను సిద్ధం చేశాడని టాక్. రూరల్ స్పోర్ట్స్ బ్యాక్డ్రాప్లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రామ్ చరణ్ కొత్త అవతారం లో కనిపించనున్నాడు. అలాగే, ఈ సినిమా చరణ్ కెరీర్లోనే భారీ బడ్జెట్తో తెరకెక్కుతున్న ప్రాజెక్ట్ కావడంతో, ఫ్యాన్స్ కాస్త ఊహకందని అంచనాలు పెంచుకున్నారు. ఇక ఈ చిత్రానికి సంబంధించిన స్టార్ క్యాస్ట్ కూడా భారీగా ఉండనుందని తెలుస్తోంది. జాన్వీ కపూర్ ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా, సినిమాటోగ్రఫీ కి రత్నవేలు పనిచేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ టైటిల్ ఎనౌన్స్మెంట్ రామ్ చరణ్ పుట్టినరోజు, మార్చి 27న ఉంటుందని టాక్. ఇక ఇవాళ బర్త్డే సందర్భంగా జాన్వీకి RC16 టీం ప్రత్యేకంగా విషెస్ చెప్పింది. సినిమా షూటింగ్ స్పాట్ లో కాకుండా, చేతిలో మేక పిల్లను పట్టుకొని ఉన్న స్టన్నింగ్ లుక్లో జాన్వీ ఉన్న ఫోటోని విడుదల చేశారు. ఆమె క్యూట్ ఎక్స్ప్రెషన్, ట్రెడిషనల్ లుక్ చూసిన అభిమానులు ఫిదా అయ్యారు. షూటింగ్ కి సంబంధం లేని ఈ లుక్ ని చూస్తే, జాన్వీ RC16 లో చాలా అందంగా అల్లరిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఎన్టీఆర్ దేవర లో నటించి బిగ్ హిట్ అందుకున్న జాన్వీ, ఇప్పుడు రామ్ చరణ్ సినిమాలోనూ అదే రేంజ్ లో మరో కమర్షియల్ హిట్ కొట్టాలని చూస్తోంది. దేవర లో ఆమె పాత్రకు అంతగా ప్రాధాన్యం లేకపోవడంతో, ఈసారి బుచ్చిబాబు సినిమా ద్వారా తనకు సరైన రోల్ దొరకాలని ఆశిస్తోంది. మెగా ఫ్యామిలీ అభిమానుల మధ్య మంచి క్రేజ్ ఉన్న ఈ ప్రాజెక్ట్, జాన్వీ కెరీర్ కు బిగ్




హిట్ అవుతుందో లేదో వేచి చూడాలి. అందులోనూ RC16 లో ఆమెది కథకు చాలా కీలకమైన పాత్ర అని టాక్. బుచ్చిబాబు గతంలో 'ఉప్పెన' సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ కి ఎంతటి ప్రాధాన్యం ఇచ్చాడో అందరికీ తెలిసిందే. ఆ స్పెషల్ టచ్ RC16 లోనూ కనిపిస్తే, జాన్వీ ఈ సినిమా ద్వారా తన నటన పరంగా కూడా కొత్త హైట్ ని అందుకోవచ్చు. అలాగే 'దేవర' లో వచ్చిన కామెంట్స్ని దృష్టిలో ఉంచుకొని, ఈ సినిమాలో ఆమె నటిగా మరింత మెచ్యూర్డ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇక జాన్వీ RC16 తో పాటు బాలీవుడ్ లో రెండు ప్రాజెక్టులు చేస్తోంది. అలాగే ఎన్టీఆర్ తో దేవర 2 కూడా లైన్ అప్ లో ఉందని సమాచారం. కానీ ఆ సినిమాకి సంబంధించి ఇంకా ఎలాంటి క్లారిటీ లేదు. ఆఫీషియల్ ఎనౌన్స్ మెంట్ రావాల్సి ఉంది. అయితే RC16 కంటే ముందు ఆమె బాలీవుడ్ లో కూడా బిజీగా ఉంది. మరి మెగా హీరోతో ఈ బాలీవుడ్ బ్యూటీ కెరీర్ ఎంతటి మేజర్ బ్రేక్ అందుకుంటుందో చూడాలి.

# బలగం బ్యూటీ వెయిటింగ్ ఫర్ ఏ ఛాన్స్..!

బలగం తో పాపులారిటీ బాగా వచ్చినా అవి ఛాన్స్ ల రూపంలో మాత్రం మారాలేదు. బలగం తర్వాత అమ్మడు శ్రీ సింహాతో ఉస్తాద్ అనే సినిమా చేసింది. చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి హీరోయిన్ గా మారిన భామల్లో తెలుగు అమ్మాయి కావ్య కళ్యాణ్ రామ్ ఒకరు. చైల్డ్ ఆర్టిస్ట్ గా నటిస్తూ ఆడియన్స్ కు దగ్గరైన ఈ అమ్మడు మసూద సినిమాతో హీరోయిన్ గా టర్న్ తీసుకుంది. ఆ తర్వాత బలగం సినిమాతో ఆకట్టుకుంది. ప్రియదర్శికి జతగా బలగం సినిమాలో కావ్య నటనకు ఆడియన్స్ ఇంప్రెస్ అయ్యారు. బలగం తో పాపులారిటీ బాగా వచ్చినా అవి ఛాన్స్ ల రూపంలో మాత్రం మారాలేదు. బలగం తర్వాత అమ్మడు శ్రీ సిం హాతో ఉస్తాద్ అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా వర్క్ అవుట్ కాకపోయే సరికి కావ్యని ఎవరు పట్టించుకోవట్లేదు. ఐతే కావ్య మాత్రం సినిమా ఆఫర్లు లేకపోయినా ఆడియన్స్ ను తన ఫోటో షూట్స్ తో బుట్టలో వేసుకోవాలని చూస్తుంది. తనదైన శైలిలో రకరకాల ఫోటో షూట్స్ తో అలరిస్తుంది కావ్య కళ్యాణ్ రాం. కెరీర్ బిజీ చేసుకునే ప్లానింగ్ లో భాగంగానే అమ్మడు ఫోటో షూట్స్ తో ఎట్రాక్ట్ చేస్తుంది. ముఖ్యంగా తన క్యూట్ లుక్స్ తో కావ్య ఫాలోవర్స్ హృదయాలను మెలిపెట్టేలా చేస్తుంది. చైల్డ్ ఆర్టిస్ట్ గానే ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ అమ్మడు ఇప్పుడు హీరోయిన్ గా కూడా అదే ఫాం కొనసాగించాలని చూస్తుంది. ఐతే బలగం హిట్ తో కచ్చితంగా కావ్య కెరీర్ ఊపందుకుంటుందని అనుకోగా ఎందుకో అలా జరగలేదు. ఐతే కావ్య కూడా హడావిడిగా సినిమాలు చేసే ఉద్దేశం లేనట్టు ఉంది. అందుకే కెరీర్ గురించి పెద్దగా దిగులు పడకుండా వచ్చిన ఛాన్స్ లనే చేస్తూ వస్తుంది.

## నివాస్ న్యూస్ సినిమా

# దివ్య భారతి.. వయ్యారాల రోజా!



సౌత్ సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటున్న అందాల భామ దివ్య భారతి తన లేటెస్ట్ ఫోటోషూట్తో నెట్టింట హీట్ పెంచేస్తోంది. సౌత్ సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటున్న అందాల భామ దివ్య భారతి తన లేటెస్ట్ ఫోటోషూట్తో నెట్టింట హీట్ పెంచేస్తోంది. బ్యాచిలర్ సినిమాతో అమ్మడు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. అయితే తాజాగా ఆమె షేర్ చేసిన ఈ స్టైలిష్ లుక్స్, ఎలిగెంట్ ఫ్యాషన్ సెన్స్ అభిమానులను కట్టిపడేస్తున్నాయి. అద్దిరిపోయే ఎక్స్ప్రెషన్స్, ఆహ్లాదకరమైన చిరునవ్వుతో ఈ ఫోటోలు నెటిజన్ల హృదయాలను దోచుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఆమె ధరించిన మేజెంటా కలర్ లేహంగా, ఎంబ్రాయిడరీ వర్క్ ఉన్న బ్లౌజ్ ఆమె అందాన్ని మరింత మెరుగుపరిచాయి. దివ్య భారతి ఫోటోషూట్లో కనిపించిన ఆ గ్రేస్, ఆమె గ్లామర్, మోడలింగ్ స్కిల్స్ ఓ కొత్త ట్రెండ్ సెట్టింగ్గా మారాయి. ఆమె ఫ్లోరిస్ట్ స్టైల్ జ్యువెలరీ, అట్రాక్టివ్ ఇయర్ రింగ్స్ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తున్నాయి. వీటికి తోడు ఆమె స్మైలింగ్ ఎక్స్ప్రెషన్.. ఆమె ఒదిగి ఉన్న కన్ఫిడెన్స్.. అభిమానులను మైమరపింపజేస్తున్నాయి. ప్రతి ఫోజ్లోనూ సొగసైన ప్రెజెంటేషన్ ఉన్న ఈ ఫోటోలు కేవలం గ్లామర్ కంటే క్లాస్ లుక్కి పెట్టింది పేరు అనేలా మారాయి. నేడు సోషల్ మీడియాలో టాప్ ట్రెండ్స్లో దివ్య భారతి తాజా ఫోటోలు కనిపిస్తున్నాయి. ఆమె వయ్యారాలు, ఆకర్షణీయమైన బాడీ లాంగ్వేజ్తో ఈ ఫోటోషూట్ మరింత హైలైట్ అయింది.